


తెలంగాణప్రభుత్వప్రకాశనమ్
హైదరాబాద్





5

# సంస్కృతకౌముదీ

Free

పంచమీ కక్ష్యా

(ప్రాచ్యపాఠశాలానామ్)

తెలంగాణప్రభుత్వప్రకాశనమ్
హైదరాబాద్

SCERT TELANGANA

## పిల్లలూ! కింది అంశాలు చదవండి - సూచనల ప్రకారం చేయండి

- ప్రారంభంలో సన్నివేశచిత్రం ఉంది. ఆ చిత్రాన్ని చూసి చిత్రాల్లో ఉన్న వస్తువులను సంస్కృతంలో ఏమంటారో తెలుసుకోండి. ఉపాధ్యాయుని సహాయంతో చిత్రాన్ని గురించి మాట్లాడండి.
- సంసిద్ధతాపాఠాల్లో ఉన్న సంభాషణలను, గీతాలను ప్రతిరోజు అభ్యాసం చేయండి.
- ప్రతిపాఠంలో ముందుగా ఒక చిత్రం ఉంటుంది. ఆ చిత్రాన్ని చూడండి. దాని కింద ఉన్న ప్రశ్నలకు జవాబులను ఆలోచించి చెప్పండి.
- 'ఛాత్రేభ్యః సూచనాః' అనే గడిలోని సూచనలు చదవండి. వాటి ప్రకారం చేయండి.
- పాఠం చదవడానికి ముందు పాఠ్యాంశచిత్రాలను చూసి పాఠంలోని విషయాన్ని ఊహించండి. చిత్రాల ఆధారంగా సంభాషణలు చెప్పండి.
- ప్రతిరోజు పాఠాన్ని బిగ్గరగా చదవండి. మీ ఉపాధ్యాయుడు చదివేటప్పుడు జాగ్రత్తగా వినండి. మీకు తెలియని పదాలు/చదవలేకపోయిన పదాలను మీ ఉపాధ్యాయుడు ఎలా పలుకుతున్నాడో జాగ్రత్తగా వినండి. మీరు కూడా అలా చదవడానికి ప్రయత్నించండి.
- మీ ఉపాధ్యాయుడు పాఠం చెప్పేటప్పుడు జాగ్రత్తగా వినండి, మీకు తెలియని పదాల గురించి, విషయం గురించి తప్పకుండా అడిగి తెలుసుకోండి.
- పాఠం తర్వాత ఇచ్చిన 'ఏతాని కుర్వంతు' లోని అభ్యాసాలను మీ ఉపాధ్యాయుని అడిగి తెలుసుకోండి. ఆ తర్వాత మీరే సొంతంగా రాయాలి.
- అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను గైడ్లలో గాని, ఇతరుల నోటుపుస్తకాలలో గాని చూసి రాయకూడదు. ఎందుకంటే దాని వల్ల మీకు సొంతంగా రాయడం రాకుండా పోతుంది.
- అభ్యాసాలలో ఇచ్చిన వ్యాకరణాంశాలు మీకు అర్థంకావడానికి మొదట ఉదాహరణలు ఇచ్చారు. వాటి ఆధారంగా అర్థం చేసుకొని చేయండి.
- స్వీయరచనా, సర్జనాత్మకవ్యక్తీకరణమ్, పరియోజనాకార్యమ్, ప్రశంసలకు సంబంధించిన అభ్యాసాల గురించి ముందుగా ఉపాధ్యాయుడు చర్చ నిర్వహిస్తాడు. మీరు ఆ చర్చలో పాల్గొనండి. తెలియని విషయాలు అడిగి తెలుసుకోండి. మీరే స్వంతంగా అభ్యాసాలను రాయండి. అవసరమైతే మీ తోటి వారితో కలిసి చేయండి.
- మీరు రాసిన జవాబులను తరగతిగదిలో చదివి వినిపించండి. చేసిన ప్రాజెక్టుపనులను ప్రదర్శించండి. మీ ఉపాధ్యాయుడు ఇచ్చిన సూచనల ప్రకారం సరిచేసుకోండి. సరిచేసుకున్న తర్వాతనే నోటు పుస్తకాలలో రాయండి.
- పాఠంలో చివర 'స్వీయమూల్యాంకనమ్' అనే పట్టిక ఉంది, ఈ పట్టికలోని ఒక్కొక్క వాక్యాన్ని చదవండి. చేయగల్గితే **ఔనని**, చేయలేకపోతే **కాదని** గుర్తించండి. మీరు చేయలేని వాటి గురించి మీ ఉపాధ్యాయుని అడిగి మళ్ళీ అభ్యాసం చేయండి.
- పుస్తకంలో 'పఠంతు-నందంతు' పేరుతో మీకోసం కథలు ఇచ్చారు. వీటిని మీరే సొంతంగా చదవండి, ఆనందించండి.
- పుస్తకంలో "పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు" ఉన్న పేజిని చదవండి. దీనిలో ఉన్న సామర్థ్యాలనన్నింటినీ మీరు ఈ తరగతి పూర్తి అయ్యేసరికి చేయగలగాలి.
- పాఠశాలలో మీ స్నేహితులతో, ఉపాధ్యాయులతో సంస్కృతంలోనే మాట్లాడడానికి ప్రయత్నించండి.

## మమ పరిచయః

మమ నామ : ..............................

మమ జనన్యాః నామ : ..............................

మమ జనకస్య నామ : ..............................

మమ కుటుంబజనాః : ..............................

మమ పాఠశాలాయాః నామ : ..............................

మమ కక్ష్యా : ..............................

మమ గ్రామస్య / నగరస్య నామ : ..............................

పఠితానాం కథాపుస్తకానాం నామాని : ..............................

..............................

..............................

..............................

మమ ఇష్టకథా : ..............................

మమ స్నేహితానాం నామాని : ..............................

..............................

అహం సమ్యక్ పఠిత్వా .............................. భవిష్యామి.

SCERT TELANGANA

# సంస్కృతకౌముదీ - 5

## పంచమీ కక్ష్యా

(ప్రాచ్యపాఠశాలానామ్)


### సంపాదకగణః

**ఆచార్య విరివెంటి మురళీధరశర్మా**
శిక్షావిభాగః,
రాష్ట్రియసంస్కృతవిద్యాపీఠమ్,
(మానితవిశ్వవిద్యాలయః), తిరుపతిః.

**డా. దోర్బల ప్రభాకరశర్మా**
విశ్రాంతప్రాచార్యః,
శ్రీ వాగ్దేవి జోగమ్మ వేదసంస్కృతకళాశాలా,
కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా.

**విద్వాన్ తిగుళ్ళ శ్రీహరిశర్మా**
విశ్రాంతప్రాచార్యః,
శ్రీ రాజరాజేశ్వరసంస్కృతకళాశాలా,
వేములవాడా, కరీంనగర్ జిల్లా.

### సంయోజికా

**శ్రీమతీ కె.ఆర్.టి.ఎల్. జ్యోతిర్మయీ**
ఉపన్యాసికా, రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థా,
హైదరాబాద్.

### విషయనిపుణౌ

**ఆచార్య రమాకాంత్ అగ్నిహోత్రీ**
విశ్రాంతాచార్యః,
దిల్లీ విశ్వవిద్యాలయః, న్యూదిల్లీ.

**శ్రీ సువర్ణ వినాయకః**
సంయోజకః, విద్యాప్రణాళికాపాఠ్యపుస్తకవిభాగః,
రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థా, హైదరాబాద్.

### పాఠ్యపుస్తకవికాసముద్రాపకసమితిః

**శ్రీ ఎ. సత్యనారాయణరెడ్డి**
సంచాలకః
రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థా,
ఆం.ప్ర., హైదరాబాద్.

**డా॥ నన్నూరు ఉపేందర్‌రెడ్డి**
ఆచార్యః, విద్యాప్రణాళికాపాఠ్యపుస్తకవిభాగః
రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థా,
హైదరాబాద్.

**శ్రీ బి. సుధాకరః**
సంచాలకః
ప్రభుత్వపాఠ్యపుస్తకముద్రణాలయః
హైదరాబాద్.



**తెలంగాణప్రభుత్వప్రకాశనమ్**

**హైదరాబాదు**


సత్యమేవ జయతే
విద్యా దదాతి వినయమ్

ధర్మో రక్షతి రక్షితః
కృషితో నాస్తి దుర్భిక్షమ్

SCERT TELANGANA



తెలంగాణప్రభుత్వస్య నిశ్శుల్కవితరణమ్ 2018-19

© Government of Telangana, Hyderabad

*First Published 2013*
*New Impressions 2014, 2015, 2016, 2017, 2018*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణప్రభుత్వస్య నిశ్శుల్కవితరణమ్ 2018-19**

*Printed in India*
at the Telangana Govt. Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

— o —

SCERT TELANGANA

# ముందుమాట

సంస్కృతం మన సాంస్కృతికభాష, మన ప్రాచీన ఋషుల అపారజ్ఞానసంపద, జీవనానుభవము, శ్రుతులు, స్మృతులు, పురాణాలు, ఉపనిషత్తులు, కావ్యాలు మొదలైన రూపాలతో సంస్కృతభాషలో నిక్షిప్తమై, సురక్షితమై ఉన్నాయి. సనాతనమైన మన సంస్కృతిని భావితరాలకు అందించటానికి సంస్కృతభాషాధ్యయనం చాలా అవసరం.

పటిష్ఠమైన భావసంపద, పదసంపద కలిగిన ఈ సంస్కృతభాషా ప్రభావంతోనే భారతీయభాషలన్నీ పరిఢవిల్లుతున్నాయి. తెలుగుభాషపై సంస్కృతభాషాప్రభావం ఎంతో ఉంది. తెలుగు భాషను చక్కగా పలకడానికి, తెలుగులో పరిచయమౌతున్న భాషేతర శాస్త్రాంశాలను అవగాహనచేసుకోవడానికి, భాషలో సౌష్ఠవసంపాదనకు విద్యార్థిదశలో సంస్కృతభాషను నేర్చుకోవడం ఎంతో అవసరం.

సంస్కృతం కేవలం ఒక ప్రాచీనభాష అనే భావన విడనాడవలసి ఉంది. ఎందుకంటే సంస్కృతభాష మిగిలిన భారతీయభాషలలాగా, బహుభాషిత్వంలో విడదీయరాని భాగంగా ఉంది. ఈ విధంగా బహుభాషా తరగతిగదిలో ఇతర భాషలను పొందడానికి సంస్కృతం, సంస్కృతాన్ని పొందడానికి ఇతర భాషల సహకారం తోడ్పడుతుంది.

మూడవ తరగతినుండి విద్యార్థులు మాతృభాషలో వివిధ రూపాల్లో ఉన్న పాఠ్యాంశాలను చదవడం, అర్థం చేసుకొని పదజాలాన్ని, వాక్యనిర్మాణాలను వినియోగించుకోవడం జరుగుతుంది. అంతేగాక పిల్లలు తమ మాతృభాషతో పాటు మరికొన్ని భాషలను సైతం పరిసరాలనుండి గ్రహించి, ఉపయోగించుకోగల సామర్థ్యం గలవారు కనుకనే సంస్కృతాన్ని ప్రాచ్యపాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో మూడవ తరగతినుండి అందిస్తున్నాం.

RTE 2009 అమలులోకి వచ్చిన కారణంగా పాఠ్యపుస్తకాలను పునస్సమీక్షించి మార్చడం జరిగింది. అందుకై RTE 2009 ఆధారంగా రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థ రాజ్యవిద్యాప్రణాళికాపత్రాన్ని తయారుచేసింది. దాని ప్రకారమే "భాష-భాషాబోధన" అనే ఆధారపత్రం రూపొందింది. వీటికి సంబంధించిన మౌలికసూత్రాల ఆధారంగా తరగతివారీ విద్యాప్రమాణాలు రూపొందించబడ్డాయి.

భాషాసామర్థ్యాలైన వినడం, అర్థంచేసుకోవడం, సందర్భోచితంగా మాట్లాడడం, చదివి అర్థంచేసుకొన్న వాటిని వ్యక్తపరచడం, సొంతంగా రాయడం పదజాలంమీద పట్టు ఏర్పరచుకోవడం, భాషను తెలుసుకోవడం మొదలైన సామర్థ్యాలు సాధించేలాగ నూతనపాఠ్యపుస్తకం రూపొందింది. ఇందుకోసం నిజజీవితంలోని భాషాప్రక్రియలు అంటే గీతం, కథ, సంభాషణ, నిబంధం, సుభాషితం, శ్లోకం పాఠ్యాంశాలుగా రూపొందాయి.

మాతృభాషను బోధించే ప్రక్రియతో పోల్చినప్పుడు, సంస్కృతాన్ని బోధించడంలో ఉపాధ్యాయుల బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ఉపాధ్యాయులు సంస్కృతాన్ని తప్పునిసరిగా పిల్లలచేత మాట్లాడించాలి, వాళ్ళందరూ అభ్యసనంలో పాల్గొనేలా చూడాలి. వారికి అవసరమైన సహాయం ఎప్పటికప్పుడు అందించాలి. విద్యాలయ ప్రాంగణంలో, తరగతిగదిలో వీలైనంత మేరకు సంస్కృతాన్ని వాళ్ళ మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేలా, స్వేచ్ఛగా మాట్లాడేలా సంస్కృతభాషావాతావరణాన్ని కల్పించాలి. అందుకు కావలసిన, సరళమైన మౌఖికసంభాషణ పాఠాలు, గీతాలు మొదలైనవి ఈ పుస్తకంలో ఉన్నాయి.

RTE 2009 ప్రకారం నిరంతరమూల్యాంకనం కోసం పాఠ్యపుస్తకాన్ని నాలుగు భాగాలుగా విభజించారు. ఆయా భాగాలలో సూచించిన పాఠాలు సంబంధించిన మాసాల్లో పూర్తయ్యేటట్లు చూడాలి. సంస్కృతభాష పట్ల ఆసక్తి, అభిరుచి పెంపొందడానికి ఈ పుస్తకం తోడ్పడుతుందని భావిస్తున్నాం.

ఈ పుస్తక రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు, విషయనిపుణులు, చిత్రకారులు, కార్యసంయోజకులు, డి.టి.పి., లేఅవుట్ చేసినవారికి, పాఠ్యప్రణాళికా సభ్యులకు అభినందనలు, పాఠ్యపుస్తక రూపకల్పనలో సహకారాన్నందించిన ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రమాకాంత్ అగ్నిహోత్రిగారికి, సంపాదకమండలి సభ్యులకు, కథాగీతాది వివిధాంశాలను వారి ప్రకాశిత గ్రంథాల నుండి తీసుకొని ఈ పాఠ్యపుస్తకంలో ప్రచురించడానికి అనుమతించిన సంస్కృతభారతి వారికి విశేషమైన కృతజ్ఞతలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన సామర్థ్యాలను, పాటవాన్ని పెంపొందిస్తుందని ఆశిస్తున్నాం.

తేది : 10.10.2012
స్థలం : హైదరాబాద్.

సంచాలకులు
రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థ,
హైదరాబాద్.



తెలంగాణప్రభుత్వస్య నిశ్శుల్కవితరణమ్ 2018-19

# వందే మాతరమ్

– బంకించంద్ర ఛటర్జీ

వందే మాతరం, వందే మాతరమ్
సుజలాం సుఫలాం మలయజశీతలామ్
సస్యశ్యామలాం మాతరం వందే మాతరమ్
శుభ్రజ్యోత్స్నా పులకితయామినీమ్
ఫుల్లకుసుమితద్రుమదలశోభినీమ్
సుహాసినీం సుమధురభాషిణీమ్
సుఖదాం వరదాం మాతరం, వందే మాతరమ్.

# పఠత సంస్కృతమ్

– శ్రీ మంజునాథ శర్మ

పఠత సంస్కృతం, వదత సంస్కృతమ్
లసతు సంస్కృతం చిరం గృహే గృహే చ పునరపి ॥ పఠత ॥

జ్ఞానవైభవం వేదవాఙ్మయమ్
లసతి భవభయాపహారి యత్ర మునిభిరార్జితమ్
కీర్తిరార్జితా యస్య ప్రణయనాత్
వ్యాస–భాస–కాలిదాస– బాణముఖ్యకవిభిః ॥ పఠత ॥

స్థానమూర్జితం యస్య మన్వతే
వాగ్విచిన్తకా హి వాక్షు యస్య వీక్ష్య మధురతామ్
యద్వినా జనా నైవ జానతే
భారతీయసంస్కృతిం సనాతనాభిధాం వరామ్ ॥ పఠత ॥

జయతు సంస్కృతం సంస్కృతిస్తథా
సంస్కృతస్య సంస్కృతేశ్చ ప్రణయనాచ్చ మనుకులమ్
జయతు సంస్కృతం, జయతు మనుకులమ్
జయతు జయతు సంస్కృతం, జయతు జయతు మనుకులమ్ ॥ పఠత ॥

SCERT TELANGANA

# రాష్ట్రీయగీతమ్

– రవీంద్రనాథ్ టాగూర్

జనగణమన అధినాయక జయ హే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధు గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కల వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగలదాయక జయహే
భారత భాగ్య విధాతా !
జయ హే ! జయ హే ! జయ హే !
జయ జయ జయ జయ హే !

# ప్రతిజ్ఞా

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశః మమ మాతృభూమిః. భారతీయాః సర్వే మమ సహోదరాః.

అహం మమ దేశం ప్రీణామి. సుసంపన్నా, బహువిధా భారతీయసాంస్కృతికసంపత్ మమ గర్వకారణమ్. తస్యాః యోగ్యజనో భవితుం సర్వదా అహం పరిశ్రమం కరోమి.

మమ మాతాపితరౌ, ఉపాధ్యాయాన్, జ్యేష్ఠాన్ సర్వాన్ చ పూజయామి. సర్వైః సహ సగౌరవం వ్యవహరామి.

మమ దేశస్య విషయే, ప్రజానాం చ విషయే సేవానిరతిం భజామి. జంతూనాం విషయే దయాలుః భవామి ఇతి చ ప్రతిజ్ఞాం కరోమి.

సర్వేషాం శ్రేయోఽభివృద్ధయః ఏవ మమ ఆనందస్య కారణమ్.



తెలంగాణప్రభుత్వస్య నిశ్శుల్కవితరణమ్ 2018-19

# ఉపాధ్యాయులకు సూచనలు

* పాఠ్యపుస్తకంలో పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాల జాబితా ఉంది. వాటిని పిల్లలు సాధించేలా చూడాలి.
* ప్రధానంగా మొదటిభాగంలోని మౌఖికసంభాషణలు (సంసిద్ధతా పాఠాలు) తరచుగా చేయించాలి. పిల్లలు తరగతిగదిలో సంస్కృతంలో మాట్లాడేలా ప్రోత్సహించాలి.
* పాఠం బోధించడం అంటే పాఠ్యాంశాన్ని బోధించడంతోపాటు, పాఠంలోని అభ్యాసాలు చేయించడం, సామర్థ్యాలను సాధించేలా చూడడం. ఇందుకోసం ప్రతిపాఠంలోను అభ్యాసాలు ఉన్నాయి. వీటిని విధిగా చేయించాలి.
* ప్రతి పాఠానికీ ముందు ఉన్ముఖీకరణచిత్రం / సన్నివేశచిత్రం ఉంటుంది. దీనిగురించి పిల్లలచేత మాట్లాడించాలి. ఇందుకోసం ఇచ్చిన ప్రశ్నలతోపాటు ఆలోచింపజేసే అదనపు ప్రశ్నలు కూడా అడగాలి. తద్వారా పాఠంవైపు పిల్లలను ఉన్ముఖీకరణ చేయాలి. ఆ తర్వాత పాఠాన్ని బోధించాలి.
* వ్యక్తిగతంగా, ధారాళంగా పాఠాన్ని చదివేలా అభ్యాసం చేయించాలి. సరైన ఉచ్చారణతో ఉపాధ్యాయులు చదివి వినిపించాలి.
* శ్లోకాలు, గీతాల వంటి పాఠాలను పాఠాన్ని చెప్పడానికి ముందే ఉపాధ్యాయులు చదివి వినిపించాలి. పిల్లలచేత పలికించాలి. పాడించాలి.
* సంభాషణరూపంలోని పాఠాలను పిల్లలు జట్లలో కూర్చొని చదివి నాటకీకరణ చేసేలా చూడాలి.
* పాఠాల స్వభావాన్ని బట్టి వివిధ బోధనాభ్యసన వ్యూహాలను రూపొందించుకొని, వాటిని అమలుపరచాలి.
* వ్యాకరణాంశాలను ఉదాహరణల ద్వారా అవగాహన కల్పించాలి. సూత్రాలను పిల్లలు తమంతట తామే గ్రహించేలా చూడాలి.
* సంస్కృతభాషాబోధనకై కేటాయించిన సమయంలో మొదటిభాగం పాఠ్యబోధనకు లేదా అభ్యాసాలను గురించి వివరించడానికి ఉపయోగించాలి. మిగతా సమయం పిల్లలు వ్యక్తిగత కృత్యాలలో లేదా సామూహిక కృత్యాలలో పాల్గొంటూ అభ్యాసాలను చేసేలా చూడాలి. ఇదే సమయంలో పూర్తిగా వెనుకబడిన పిల్లలకు ఉపాధ్యాయులే దగ్గరుండి ప్రత్యామ్నాయబోధనద్వారా అవసరమైన సహాయం అందించాలి.
* ఒక పాఠానికి ఉద్దేశించిన సామర్థ్యాలను కనీసం 80% మంది పిల్లలు సాధించిన తర్వాతే మరోపాఠం బోధించాలి. ఇందుకోసం మాసంలోని కాలాంశాలను విభజించుకొని ప్రణాళికాబద్ధంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
* సాధించాల్సిన సామర్థ్యాలకు అనుగుణంగా కృత్యాలను వ్యక్తిగతంగా లేదా జట్టుపరంగా నిర్వహించాలి.
  **శృణ్వంతు – విచింత్య వదంతు** లోని అభ్యాసాలను పూర్తితరగతికృత్యంగా నిర్వహించాలి.
  **పఠంతు – అవగచ్ఛంతు – వ్యక్తీకుర్వంతు** లోని అభ్యాసాలను వ్యక్తిగతంగా లేదా జట్టుకృత్యంగా నిర్వహించాలి.
  **పదజాలాభివృద్ధిః – భాషాక్రీడాః** లోని అభ్యాసాలను జట్టుపరంగా నిర్వహించాలి. తరువాత వ్యక్తిగతంగా రాసేలా చూడాలి.
  **స్వీయరచనా, సృజనాత్మకవ్యక్తీకరణం, పరియోజనాకార్యం, ప్రశంస**లోని అంశాల గురించి రాయడానికి పూర్తి తరగతిలో సూచనలు ఇవ్వాలి. చేయించాలి. పిల్లలు రాసిన తరువాత చర్చద్వారా సరిదిద్దాలి ఆ తరువాత సొంతంగా నోటు పుస్తకంలో రాయమనాలి.
* స్వీయమూల్యాంకనంలోని అంశాలను పిల్లలే స్వయంగా గుర్తించేలా చూడాలి.
* పాఠాన్ని బోధించేటప్పుడు కింది సోపానాలను పాటించాలి,
  I. ఉపోద్ఘాతం – పలకరింపు, ఉన్ముఖీకరణ, శీర్షికాప్రకటన, నేపథ్యం.
  II. పాఠ్యాంశబోధన/సామర్థ్యాలపై అవగాహన – చిత్రాల గురించి మాట్లాడించడం, ఉపాధ్యాయుని ఆదర్శపఠనం, పిల్లలతో బాహ్యపఠనం, పిల్లలతో అర్థసంగ్రహణం, పాఠ్యాంశవిషయంపై చర్చ, అవగాహన.



SCERT TELANGANA

**III.** అవగాహనపరిశీలన – ఆ రోజు బోధించిన అంశాలపై పిల్లల అవగాహనను పరిశీలించడం.

**IV.** ఇంటిపని – (ప్రాజెక్టుపనులు, ప్రశంస ఆ రోజు బోధించిన అంశాలపై ఇంటిపని)

* ప్రతిపాఠాన్ని ఆ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాల సాధనకు ప్రణాళికను రూపొందించుకోవాలి. సంస్కృతంలో పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

1. పాఠం పేరు –
2. పాఠం బోధించడానికి అవసరమైన కాలాంశములు –
3. సాధించాల్సిన సామర్థ్యాలు –
4. కాలాంశముల వారీగా విభజన –

| కాలాంశ సంఖ్య | బోధనాంశం | బోధించేవ్యూహం | సామగ్రి/ వనరులు | పిల్లలకు కల్పించాల్సిన అభాసాలు, ఇంటిపని. |
|---|---|---|---|---|
| | | | | |

5. పాఠ్యబోధనకు అవసరమైన అదనపు సమాచారసేకరణ. (ఉపాధ్యాయుని తయారీ)
6. పాఠం బోధించిన అనంతరం ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు. (అనుభవాలు, అనుభూతులు)

* పిల్లలు ఎట్టి పరిస్థితుల్లోనూ గైడ్లు, స్టడీమెటీరియల్ వంటి వాటిలో చూసి రాయకూడదు. సొంతంగా రాయాలి. ఇలా రాసిన వాటిని ఉపాధ్యాయుడు సరిదిద్దాలి.
* నిరంతరసమగ్రమూల్యాంకనంలో భాగంగా పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు సామర్థ్యాలవారీగా నమోదుచేయాలి.
* నిరంతరసమగ్రమూల్యాంకనంలో భాగంగా జులై, ఆగష్టు, నవంబర్, ఫిబ్రవరి మాసాల్లో నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల భాగస్వామ్య పరిశీలన(10మా), రాసిన అంశాలు(10మా), ప్రాజెక్టుపనులు (10మా), లఘుపరీక్ష (20మా) ద్వారా పిల్లల ప్రగతిని అంచనావేసి నమోదు చేయవలసి ఉంటుంది.
* సెప్టెంబర్/అక్టోబర్, డిసెంబర్/జనవరి, ఏప్రిల్ మాసాల్లో నిర్వహించే సంగ్రహణాత్మకమూల్యాకనం కోసం ఉపాధ్యాయులే సామర్థ్యాల ఆధారంగా 40 మార్కులకు ప్రశ్నపత్రాలు తయారుచేసుకొని పరీక్షించాలి. 10మార్కులకు మౌఖికపరీక్ష నిర్వహించాలి.
* శ్లోకాలను పిల్లల చేత కంఠస్థం చేయించాలి.
* ఏ పాఠాన్ని / అంశాన్ని బోధిస్తున్నా నైతిక, మానవీయ మూల్యాలు, సంస్కృతి, జాతీయత, సమానత్వం, శాస్త్రీయదృక్పథం, పర్యావరణం, ప్రత్యేకావసరాలుగల పిల్లల పట్ల సహానుభూతి, కళలు, తదితరాంశాల గురించి సందర్భానుసారంగా చర్చింపజేయాలి. పిల్లలకు చెప్పాలి. వారిలో పరివర్తనకోసం ప్రయత్నించాలి.
* నిత్యజీవితంలో వినియోగించే అనేకవస్తువులు, వృత్తులు, హోదాలు, అధికారులు, అవసరాలు, మొదలైన అంశాలకు సంబంధించిన పదాలను సంస్కృతంలో సందర్భానుసారంగా పిల్లలకు బోధించాలి. ఆయా పదాలు – సంబంధిత వస్తువులు, చిత్రాలతో పాఠశాల ఉత్సవకార్యక్రమాల్లో పిల్లలచే ఒక సంస్కృతభాషా ప్రదర్శనశాల ఏర్పాటుచేయించాలి. సంస్కృతశ్లోకాలు వాటి భావాలు వివరించడం, వచనభాగాలను భావస్ఫోరకంగా చదవడం, ఇచ్చిన సూచనల మేరకు ప్రతిస్పందించడం – మొదలైన అంశాల్లో పోటీలు నిర్వహించి, పిల్లల్లో సంస్కృతభాషాభిరుచి కలిగేలా ప్రోత్సహించాలి.
* తరగతిగది, పాఠశాల ఆవరణ మొదలైన వాటిల్లో సరళమైన సంస్కృతసూక్తులను, హితోక్తులను రాసి ప్రదర్శించాలి.
* తరగతిగదిలోనేకాక బాహ్యవాతావరణం లోనూ పిల్లలు చిన్న చిన్న పదాలతో సంస్కృతభాషలో మాట్లాడే విధంగా ప్రోత్సహించాలి.



తెలంగాణప్రభుత్వస్య నిశ్శుల్కవితరణమ్ 2018-19

SCERT TELANGANA

# పాఠ్యపుస్తకరూపకర్తారః

**శ్రీమతీ కె.ఆర్.టి.ఎల్. జ్యోతిర్మయీ**
ఉపన్యాసికా, రాజ్యవిద్యాపరిశోధనశిక్షణసంస్థా,
హైదరాబాద్.

**శ్రీ కొంపల్లి శివకుమారః**
సహాధ్యాపకః,
జి.ప.ఉ.పాఠశాలా, పర్లపల్లి, కరీంనగర్ జిల్లా.

**శ్రీమతీ పి. మాధవీ**
సహాధ్యాపికా,
బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్.

**శ్రీ భువనగిరి వేంకట లక్ష్మీనారాయణః**
రీసర్చ్ ఆఫీసర్,
శ్రీ వేంకటేశ్వరవేదవిశ్వవిద్యాలయః, తిరుపతి.

**శ్రీ మహీధర నాగేశ్వరరావు**
టి.జి.టి. సంస్కృతమ్,
శ్రీ సత్యసాయి విద్యావిహార్, విశాఖపట్నం.

**శ్రీ కె. రంగరాజః**
సహాధ్యాపకః,
జి.ప.ఉ.పాఠశాల, రంగాపూర్, రంగారెడ్డి జిల్లా.

**డా॥ వి. సుబ్రహ్మణ్యమ్**
ఉపసంచాలకః,
సంస్కృతఅకాడమీ,
హైదరాబాద్.

**డా॥ మరుధూరి నరసింహాచార్యః**
సంస్కృతసహాధ్యాపకః
గాంధీజీనగరపాలకసంస్థా ఉన్నతపాఠశాలా, విజయవాడా, కృష్ణాజిల్లా.

**డా॥ జె.కె. చంద్రశేఖరః**
సంస్కృతోపన్యాసకః,
శ్రీ మాజేటి గురవయ్య జూనియర్ కళాశాలా, గుంటూరు.

**శ్రీ తుర్లపాటి శివరామకృష్ణః**
సంస్కృతాధ్యాపకః,
ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాచారం, హైదరాబాద్.

## చిత్రకారాః

| | |
|---|---|
| కె. బాబు | ప్రధానాధ్యాపకః, జి.ప.ఉ.పాఠశాలా, వజ్జపల్లి, నిజామాబాద్. |
| సి.వెంకటరమణ | అధ్యాపకః, ప్రాథమికపాఠశాలా, వీరానాయక్ తండా, నల్గొండ. |
| టి.వి.మోహన్‌రాజ్ | చిత్రలేఖనాధ్యాపకః, సాంఘికసంక్షేమగురుకులపాఠశాలా, వెలిగొండ, ప్రకాశం. |
| వి. వెంకటేశ్వర్లు | అధ్యాపకః, ప్రాథమికపాఠశాలా, సోమవరం, నల్గొండ. |
| ఎ.గౌతమ్ | చిత్రలేఖకః, కురుపాం, విజయనగరం. |
| కె.రాఘవాచారి | చిత్రలేఖనాధ్యాపకః, జి.ప.ఉ.పాఠశాలా, నకిరేకల్, నల్గొండ. |
| కస్తూరి ప్రభాకర్ | చిత్రలేఖనాధ్యాపకః, జి.ప.ఉ.పాఠశాలా, పిల్లలమర్రి, నల్గొండ. |
| రామ్‌కిషన్ | చిత్రలేఖనాధ్యాపకః, జి.ప.ఉ.పాఠశాలా, దుద్దెడ, మెదక్. |
| బీర శ్రీనివాస్ | ప్రాథమికాధ్యాపకః, మం.ప్రా.పాఠశాలా, వేలూరు, ఖమ్మం. |
| అచ్చయ్య | చిత్రలేఖనాధ్యాపకః, సాంఘికసంక్షేమగురుకులపాఠశాలా, కర్నూలు. |

**డిజైనింగ్:** **కుర్రా సురేష్ బాబు** ఎం.ఎ., ఎంఫిల్(జర్నలిజం)., బిటెక్., హైదరాబాద్.

SCERT TELANGANA

# విషయసూచీ


| భాగః | క్ర.సం. | పాఠస్య నామ | ప్రక్రియా | మాసః | పృష్ఠసంఖ్యా |
|---|---|---|---|---|---|
| ప్రథమభాగః | * | సంసిద్ధతాపాఠాః | | జూన్, జులై | 2-8 |
| | 1. | మిత్రభావనా | గీతం | జులై | 9-14 |
| | 2. | సత్యం వద | సంభాషణమ్ | ఆగష్టు | 15-22 |
| | 3. | దుర్గాబాయి దేశముఖ్ | సంఘటనం | ఆగష్టు | 23-30 |
| | * | గురుభక్తః కౌత్సః | (కథా) | | 31-32 |
| ద్వితీయభాగః | 4. | విద్యాప్రశంసా | శ్లోకాః | సెప్టెంబర్ | 33-40 |
| | 5. | సుందరః స్వప్నః | కాల్పనికకథా | సెప్టెంబర్ | 41-48 |
| | 6. | సమయస్ఫూర్తిః | మనోవినోదకథా | అక్టోబర్ | 49-55 |
| | * | జ్ఞానస్య అధికారః | (కథా) | | 56 |
| తృతీయభాగః | 7. | తస్మాత్ వ్యాయామమాచరేత్ | సంభాషణమ్ | నవంబర్ | 57-64 |
| | 8. | ప్రతిజానే హే భారతి! | గీతమ్ | నవంబర్ | 65-72 |
| | 9. | బాలశివాజీ | కథా | డిసెంబర్ | 73-79 |
| | * | మందస్మితతా కుతః న? | (కథా) | | 80 |
| చతుర్థభాగః | 10. | రాం..... రాం..... | సంభాషణమ్ | జనవరీ | 81-88 |
| | 11. | పత్రలేఖనమ్ | లేఖః | ఫిబ్రవరీ | 89-98 |
| | 12. | దీక్షా | పౌరాణికకథా | ఫిబ్రవరీ | 99-106 |
| | * | కారణమ్ కిమ్? | (కథా) | | 107 |
| | | **పునశ్చరణమ్** | | మార్చి, ఏప్రిల్ | |
| అనుబంధః | | శబ్దాః | | | 108-110 |
| | | ధాతవః | | | 111-113 |
| | | సంయుక్తాక్షరాణి | | | 114-115 |
| | | పదకోశః | | | 116-117 |
| | | క్రియాపదకోశః | | | 118 |


'*' ఇత్యనేన చిహ్నేన చిహ్నితాః అంశాః మూల్యాంకనాయ న ఉపయోక్తవ్యాః.

SCERT TELANGANA

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

**I. శృణ్వంతు – విచింత్య వదంతు.**

- సుభాషితశ్లోకాలు, గీతాలు, కథలు, సంభాషణలు మొదలైన వాటిని విని భావాన్ని మాతృభాషలో చెప్పగలగాలి.
- చిన్న చిన్న సంస్కృతసూచనలను విని, ప్రతిస్పందించగలగాలి. ఆచరించగలగాలి.
- సరళవాక్యాలను విని అర్థం చేసుకోవడం, వాటిని ప్రయోగించడం చేయగలగాలి.
- ఇతరుల స్వరంలోని భేదాలు, హెచ్చుతగ్గులు గుర్తించి, తదనుగుణంగా భావాన్ని గ్రహించాలి.
- సంస్కృతంలోని విశిష్టధ్వనులను (విసర్గ / ఋ-రేఫ / అనునాసిక – అనుస్వార / మహాప్రాణ / త్ర్య, క్ష్య, స్త్రీ మొదలైన సంయుక్తాక్షరాల ధ్వనులు) విని గుర్తించగలగాలి.
- అడిగిన ప్రశ్నలను అర్థంచేసుకొని మాతృభాషలో సమగ్రసమాధానాలు కూడా చెప్పగలగాలి.
- తమ సందేహాలను సూక్ష్మప్రశ్నల రూపంలో సంస్కృతంలో అడగగలగాలి.
- పాఠ్యాంశ చిత్రాల గురించి, పాత్రల స్వభావాల గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.

**II. పఠంతు అవగచ్ఛంతు – వ్యక్తీకుర్వంతు.**

- శ్లోకాలు, కథలు, సంభాషణలు ధారళంగా, దోషరహితంగా, భావస్ఫోరకంగా చదవగలగాలి.
- చదివిన అంశంలోని భావాన్ని అర్థంచేసుకొని మాతృభాషలో చెప్పగలగాలి.
- చదివిన అంశంలోని తప్పొప్పులను గుర్తించగలగాలి.
- చదివిన అంశం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాలు రాయగలగాలి.

**III. స్వీయరచనా**

- తెలిసిన, చూసిన, విన్న అంశాలను గురించి సంస్కృతంలో ఐదు లేక ఆరు వాక్యాలు రాయగలగాలి.
- పాఠంయొక్క సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలగాలి.
- పాత్రల స్వభావాల గురించి, సంఘటనల గురించి సొంతమాటల్లో రాయగలగాలి.
- 'తాను ఆ స్థానంలో ఉంటే' అన్న శీర్షికతో ఊహించి రాయగలగాలి.
- స్వీయఅనుభవాలను సొంతమాటల్లో రాయగలగాలి.

**IV. పదజాలాభివృద్ధిః – భాషాక్రీడాః**

- సందర్భోచితంగా చదివిన, విన్న అంశాలకు చెందిన పదాల అర్థాలను గ్రహించగలగాలి.
- పదాలకు అర్థాలను, సమానార్థక పదాలను, నానార్థాలను గ్రహించి వాక్యరూపంలో రాయగలగాలి.
- విశేషణ, విశేష్యపదాల యొక్క లక్షణాలను గ్రహించి వాక్యంలో ప్రయోగించగలగాలి.
- నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువుల పేర్లను సంస్కృతంలో తెలుసుకొని రాయగలగాలి.

**V. సర్జనాత్మకవ్యక్తీకరణమ్**

- గీతాలను, శ్లోకాలను అభినయపూర్వకంగా, భావయుక్తంగా చెప్పగలగాలి. ఏకపాత్రాభినయం వంటివి చేయగలగాలి.
- సందర్భానుగుణంగా చిత్రాలను వేసి వాటిగురించి చెప్పగలగాలి, రాయగలగాలి.
- పాఠ్యాంశసారాన్ని మరోప్రక్రియలోకి (మాతృభాషలో) మార్చి రాయగలగాలి.
- ధ్యేయవాక్యాలు, సూక్తులు, లేఖ మొదలైనవి రాయగలగాలి.

**VI. ప్రశంసా**

- ఇతరభాషలపట్ల, వ్యక్తులపట్ల, సమాజంలోని ప్రతి ఒక్కరిపట్ల సద్భావనను పెంపొందించుకోగలగాలి. వారిని ప్రశంసించగలగాలి.

**VII. భాషాంశాః**

- కాలవాచక క్రియాపదాలను గుర్తించగలగడం – ప్రయోగించగలగడం.
- ఇతః, తతః, పురతః, పృష్ఠతః, ఉపరి, అధః, అత్ర, తత్ర, కుత్ర మొదలైన పదాలను ప్రయోగించగలగాలి.
- 'కిం' శబ్దరూప ప్రయోగంద్వారా ప్రశ్నలను నిర్మించగలగాలి.
- విభక్తుల పరిజ్ఞానం మరియు ప్రయోగసామర్థ్యం పెంపొందాలి.
- సర్వనామ పదాలను మూడు లింగాలలో ఉపయోగించగలగాలి.
- సంధిపదాలను విడదీసి రాయగలగాలి.

SCERT TELANGANA